13న జాబ్ మేళా

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 10: నిరుద్యోగ యువతీయువకుల కోసం కలెక్టరేట్‌లో ఈనెల 13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారిణి నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళాకు ఇంటర్, డిగ్రీ చదవిన అర్హులైన యువతీయువకులు WWW.NIC.GOV.IN పోర్ట్‌ల్‌లో రిజిస్టర్ చేసుకొని హాజరు కావాలన్నారు. వివరాలకు ఫోన్: 7386809422లో సంప్రదించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం..

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 10: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం సాంఘిక,ఆర్థిక సాధికారత రంగాల్లో విశిష్ట సేవలను అందించిన మహిళా సాధకులను అవార్డులతో సత్కరిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డులు-2024 కోసం మహిళలు నామినేషన్లు,దరఖాస్తులు TGSRCW@GMAIL.COM కు మెయిల్ ద్వారా అందజేయాలని లేదా హార్డు కాపీలను (OF THE COMMISSIONER WD&CWD, H NO-8-3-222, వెంగళరావునగర్,మధురానగర్ మెట్రో స్టేషన్ పక్కన, అమీర్‌పేట్, హైదరాబాద్-500038కు పంపించాలని అన్నారు. జిల్లాలోని అర్హత కలిగిన మహిళలు ఈనెల 20లోపు దరఖాస్తులు, నామినేషన్లను సమర్పించాలని సూచించారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

మల్కాజిగిరి, ఫిబ్రవరి 10: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గౌతంనగర్ డివిజన్ గోపాల్‌నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రం అందశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. నీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాముయాదవ్, మల్లేశ్ యాదవ్, డీఎస్ఎన్ రాజు, మూర్తి, భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి..

పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ రాజీవ్‌గాంధీనగర్‌లో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం అక్కడ చికిత్స పొందిన వారికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి మందుల అందజేశారు. అనంతరం ఓల్డ్ నేరేడ్‌మెట్‌కు చెందిన శ్రీలత చికిత్స కోసం రూ.1.5లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే వారికి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, రాముయాదవ్, సయ్యద్ మోసిన్, రాజుసింగ్, రఫిక్, సాబిర్, రజాక్ పాల్గొన్నారు.



అల్వాల్ సర్కిల్ రాజీవ్‌గాంధీ నగర్‌లో చికిత్స పొందిన వారికి మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి


మల్లాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి..

మల్లాపూర్, ఫిబ్రవరి 10: ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్‌లో దశల వారీగా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఆయన శనివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ మైదానం చైన్ లింక్ ఫెన్సింగ్‌కు రూ. 13.2, గ్రీన్ హిల్స్ కాలనీలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సదరు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, డీఈ రూ, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు భిక్షపతి,రామారావు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నాం

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష

అల్వాల్ సర్కిల్‌లో రోడ్ల పరిస్థితులను పరిశీలిస్తున్న కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష

మల్కాజిగిరి, ఫిబ్రవరి 10: రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ ఓల్డ్ అల్వాల్, మచ్చ బొల్లారం, కానాజీగూడ, ఇందిరాగాంధీ చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులను అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందిని, అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. కానాజీగూడ మెయిన్ రోడ్డులోని కల్వర్ట్ విస్తరణ కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, డీసీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 10: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో 5వ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2024లో విజేతలకు ఎమ్మెల్యే మర్రి మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ చైర్మన్, రాష్ట్ర నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి, అల్ ఇండియా అధ్యక్షుడు సురేశ్ శర్మ, సెక్రటరీ రాంపాల్ శర్మ, ప్రభూ కుమార్, లక్ష్మి, డాక్టర్ విజయేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు మెడల్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

కార్మిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

ఉప్పల్, ఫిబ్రవరి 10 : దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఉప్పల్ సర్కిల్ సీఐటీయూ కార్యదర్శి జె.వెంకన్న తెలిపారు. ఈ మేరకు ఉప్పల్‌లోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ భారత్‌బంద్ జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 16న సమ్మె చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంపత్‌కుమార్, జగ్గారెడ్డి, మారుతిరావు, వెంకటేశ్, వెంకట్రావు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

రామంతాపూర్,ఫిబ్రవరి 10: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్, బండారు శ్రీవాణి వెంకట్‌రావు అన్నారు. శనివారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని కామాక్షిపురంలో పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం డాక్టర్లు పలువురికి ఉచితంగా వైద్యం అందించారు. అనంతరం రోగులకు కార్పొరేటర్ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురికి వాడలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ,నారాయణదాసు,స్థానికులు పాల్గొన్నారు.

కామాక్షిపురంలో రోగులకు మందులు అందజేస్తున్న కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి

CAUTION NOTICE

The general public is hereby informed that my client Smt. Nimma Venkatamma, W/o Sri Nimma Narsimha Reddy, has filed a suit bearing O.S.No. 16/2024, on the file Hon'ble I Additional District Judge, Medchal-Malkajgiri District, as against Sri Nimma Vijay Bhaskar Reddy and Sri Nimma Srinivas Reddy, the Hon'ble Court has granted ad-interim injunction order dated 12-01-2024 in 1.A.No.52/2024 in OS No.16/2024 restraining the Sri Nimma Vijay Bhaskar Reddy and Sri Nimma Srinivas Reddy, in respect of the land admeasuring Ac: 2-20 gts in Sy. No.663/B, Ac:0-27 gts in Sy.No.664/RU, Ac.0-13 gts in Sy.No.664/VUU, Ac.0-27 gts in Sy.No.664/I & Ac.4-13 gts in Sy. No.664/VU, total admeasuring Ac.8-20 gts, situated at Rampalle Village, Keesara Mandal, Medchal-Malkajgiri District, from alienating or dealing with the said properties in any manner like sale, gift, agreement of sale, development agreement, mortgage, lien etc and the same is subsisting.

Since, the matter is sub-judiced in the said Hon'ble Court, the general public is hereby cautioned not to deal with the said properties with the said persons in any manner. Inspite of the same, if any person/s deals with the same, they will be doing at their own risk and peril.

Sd/- **S. PRAKASH REDDY,** Advocate
#2nd floor, Andal Complex, Opp: Venkateshwara Swamy Temple, Kushaiguda, Medchal-Malkajgiri District - 500062 **Ph: 9440067268**

సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీధర్

బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 10: నల్గొండలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ శ్రేణులను కోరారు. శనివారం నల్గొండ జిల్లా మునుగోడు నియోజక వర్గం చౌటుప్పల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో మునుగోడు ఇన్‌చార్జి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. నల్గొండలో 13న జరిగే సభ నిర్వహనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసి ఎక్కువ ఎంపీ సీట్లను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్, నాయకులు రాంచందర్, వంశీ ముదిరాజ్, రమేశ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనతో మానసిక ప్రశాంతత

చర్లపల్లి, ఫిబ్రవరి 10: ప్రతి నిత్యం యోగా, ప్రాణయామం సాధనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సీఐఎస్ఎఫ్ ఎన్ఎఫ్‌సీ యూనిట్ కమాండెంట్ రాహుల్‌సింగ్ గౌతం పేర్కొన్నారు. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్ఎఫ్‌సీ) గ్రౌండ్‌లో సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో ఆర్ట్ లివింగ్ పర్యవేక్షణలో సీఐఎస్ఎఫ్ బలగాలకు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న స్ట్రెస్ మెనెజ్‌మెంట్ ట్రైనింగ్ ప్రొగ్రాం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసగించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ డైరెక్టర్ సంతోష్‌రావుకు జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ జైశంకర్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ కిమ్‌చంద్, సీఐఎస్ఎఫ్ జవాన్లు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఘటకేసర్,ఫిబ్రవరి10: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలైయాయి.ఘట్‌కేసర్ ఎస్ఐ కథనం ప్రకారం..ఔటర్ రింగ్‌రోడ్డు బాచారం వెళ్లే సర్వీస్ రోడ్డులో మూసీ వంతెన సమీపంలో ఓ కారు అదుపు తప్పి,సర్వీస్ రోడ్డు పై నుంచి కింద పడింది.ఈ ప్రమాదంలో కారును నడుపుతున్న బాచారం గ్రామానికి చెందిన మోర ఉపేందర్ (37) సంఘటన స్థలంలోనే మృతిచెందాడు.ఈ ప్రమాదంలో అతని భార్య పిల్లలకు గాయాలు కావడంతో దవఖానకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కీసరలో గ్రామసభలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్

చేతివృత్తుల వారికి 'విశ్వకర్మ' చేయూత

కీసర, ఫిబ్రవరి 10: గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తుల వారికి పీఎం విశ్వకర్మ పథకం కింద రుణాలు అందిస్తున్నామని జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్ తెలిపారు. కీసరలో శనివారం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నందకిశోర్ అధ్యక్షతన విశ్వకర్మ పథకం కింద గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో ఈ పథకం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముందుగా 18 వృత్తులకు సంబంధించి ఈ స్కీంలో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వృత్తిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, గంగన్న,నాయకులు పాల్గొన్నారు.

త్వరలో వెజ్,నాన్‌వెజ్ మార్కెట్లు అందుబాటులోకి..

శిల్పానగర్‌లో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 10: రూ.4కోట్ల50లక్షలతో నిర్మిస్తున్న వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ల భవనాల నిర్మాణాలను పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని శిల్పానగర్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ భవన నిర్మాణ పనులను శనివారం అధికారులతో కలిసి చైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, డీఈఈ సుధర్శనం రఘు, కౌన్సిలర్ అనంత్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా 'రాగిడి' జన్మదిన వేడుకలు

ఉప్పల్, ఫిబ్రవరి 10 : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మధుర చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నాచారంలోని సాధన మానసిక వికలాంగుల కేంద్రంలో దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ మేరకు టీం ఆర్ఎల్ఆర్ ప్రతినిధులు హాజరై వారితో కలిసి భోజనం చేసి, వారికి స్వీట్లు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో పలకల నర్సింహారెడ్డి, రాజమోహన్‌రెడ్డి, సంతోష్‌కుమార్, ఎండీ.రిజ్వన్, ఏర్ల కరుణాకర్‌రెడ్డి, కొండి రాజశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మహేశ్, శ్రీనివాస్ యాదవ్, రాహుల్, రాజ్‌కుమార్, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

సాధన మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ప్రతినిధులు

విద్యుత్ వినియోగదారుల

వివరాలు సేకరణ

కీసర, ఫిబ్రవరి 10: గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు సంబంధించి ప్రతి గ్రామంలో విద్యుత్ వినియోగదారుల వివరాలు సేకరిస్తున్నామని ఏఈ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సర్వీసు నంబర్, ప్రజాపాలన దరఖాస్తు ఫారం రశీదు నంబర్, ఆహారభద్రత కార్డు నంబర్, ఆధార్‌కార్డు నంబర్, మీ ఫోన్ నంబర్‌ను పంచాయతీ కార్యాలయాల్లో ఇవ్వాలన్నారు.

20నుంచి నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 10: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 20 నుంచి 27 వరకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ చేపడుతున్నామని మేడ్చల్ జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.టి.రఘునాథ్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 19 ఏండ్ల మధ్య వయస్సు గల పిల్లలకు ఈ మందు లు వేయించాలన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

చర్లపల్లి, ఫిబ్రవరి 10: చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ బ్లీడింగ్ బ్లూస్ క్రికెట్ అకాడమీలో నిర్వహించిన ప్లే ఫర్ మల్కాజిగిరి క్రికెట్ టోర్నమెంట్‌ను బీజేపీ సీనియర్ నాయకుడు కొమరయ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాథం, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, రాష్ట్ర యూవమోర్చా ఐటీ సెల్ కన్వీనర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం

సయ్యద్ అజాం(ఫైల్)

చర్లపల్లి, ఫిబ్రవరి 10: వృద్ధుడు అదృశ్యమైన ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మల్లాపూర్ డివిజన్ అశోక్‌నగర్‌కు చెందిన సయ్యద్ అజాం(60) అశోక్ నగర్‌లో కట్టెల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 8న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సృజన టెక్ ఫెస్ట్

రామంతాపూర్, ఫిబ్రవరి 10 : రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ నిర్వహించారు. మెకానికల్, కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగాల్లో జరిగిన ఈ ఫెస్ట్‌లో తెలంగాణలోని అన్ని కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎస్‌బీఐటీ జాయింట్ సెక్రటరి బి. శ్రీనివాస్ పాల్గొన్నారు. పోటీల్లో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. మొదట బహుమతి మధిర కళాశాలకు, రెండో బహుమతి యాదగిరి గుట్టకు, కంప్యూటర్ విభాగంలో నిజామాబాద్ పాలిటెక్నిక్‌కు, సికింద్రాబాద్ కళాశాలకు దక్కింది. కార్యక్రమంలో ప్రొఫెసర్లు మధుసూదన్, సుధ,యాకోబ్‌నాయక్,కోర్డినేటర్ పి. వినోద్‌కుమార్,కె. వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సృజన టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న ప్రతినిధులు

12న జిల్లా సబ్‌జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

ఘట్‌కేసర్,ఫిబ్రవరి10: జిల్లా సబ్‌జూనియర్ బాలుర,బాలికల కబడ్డీ జట్ల ఎంపిక ఈనెల 12న నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ వీరేశ్‌ముదిరాజ్, మండల కబడ్డీ కోచ్ తిరుమల్‌రెడ్డి తెలిపారు.జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ఆదేశానుసారం ఈనెల 12 సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమిలో ఈ ఎంపికలు జరుగుతాయన్నారు.ఈ పోటీల్లో పాల్గొనే బాల, బాలికలు 55కిలోల బరువు లోపు,16 సవత్సరాల్లోపు వయస్సు ఉండాలని సూచించారు. అభ్యర్థులు ఆధార్ కార్డు,స్టడీ సర్టిఫికెట్ 2పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో ఈనెల 12న మధ్యాహ్నం 2గంటల వరకు హాజరు కావాల ని సూచించారు. వివరాలకు చంద్రహాస్ ఫోన్ నంబర్ 9908205333,షకీల్ 7396749998ను సంప్రదించాలన్నారు.

డిమాండ్లను పరిష్కరించాలి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 10: మున్సిపల్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రాములు కోరారు. శనివారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఫిబ్రవరి 16న సమ్మెలో పాల్గొంటున్నామని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. శేఖర్ పాల్గొన్నారు.

ఘన నివాళి..

ఏఎస్‌రావునగర్‌లోని భాష్యం స్కూల్‌లో కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిషన్ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సభ్యులు, భాష్యం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు – చర్లపల్లి, ఫిబ్రవరి 10

మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాజేశ్‌కన్న, మల్లేశ్‌గౌడ్, పరమేశ్, వీఎన్ రాజు, సంజీవరెడ్డి, సాయిరాంగౌడ్, రాజేందర్, మల్లేశ్, సత్యనారాయణ, లోకేశ్, గిరి, అంజన్న –మల్కాజిగిరి

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

మేడ్చల్, ఫిబ్రవరి 10 : విద్యార్థులు సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని టాలెంట్ అక్విషియన్ అండ్ క్యాంపస్ హియరింగ్ మేనేజర్ వినయ్ శ్రీకాంత్ సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్పెక్ ఫెస్ట్ 2కే24 పేరుతో టెక్నికల్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని , కళాశాలల్లో ఉన్నప్పుడే నైపుణ్యాలను పెంపొందించుకుంటే పరిశ్రమల్లో స్థానం సొంతం చేసుకోవచ్చన్నారు. సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్, డేటా సైన్స్, ఎలక్ట్రికల్ వాహనాల్లో ఉపయోగించే ఎంబెడెడ్ విధానం గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ టెక్నికల్ ఫెస్ట్‌ల ద్వారా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌లు డాక్టర్ ప్రసన్నకుమార్, దీలిప్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్ సరోజారెడ్డి, ఏవో అనురాగ్ రెడ్డి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, డీన్ శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.


టాలెంట్ అక్విషియన్ అండ్ క్యాంపస్ హియరింగ్ మేనేజర్ వినయ్ శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత

IN THE COURT OF THE HON'BLE 1 ADDL. DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
O.S.No. 212 OF 2023

Between:
B. Venu Goud & others ...Plaintiffs
AND
B. Krishna Goud & others ...Defendants

To
10.Uppala Narayana S/o Late U. Raghavaiah, Aged about: 57 years, Occ: Pvt. Service, R/o 30-265/50/148, Pragathi Nagar, Near Dr. A.S. Rao Nagar, ECIL Post, Hyderabad.
11.Tanniru Yedukondalu S/o Late T. Tirupathaiah, Aged about: 47 years, Occ: Business, R/o Plot No.5, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad.
16.K. Narasimha Reddy S/o Venkat Reddy, Aged about: 50 years, Occ: Business, R/o 5-24/46, Bakshiguda Colony, Moula-ali, Hyderabad.
17.Varikuppala Srisailam S/o Narsimha, Aged about; 45 years, Occ: Business, R/o 1-303/36, Ram Nagar Colony, Kapra, Hyderabad.
**18.Uppala Mahalax